# న్యూస్ ఇండియా తెలుగు

**NEWS INDIA TELUGU** Telugu daily

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 | సంచిక :150 | ప్రచురణ : హైదరాబాద్ | ఆదివారం,12-04-2026 | పేజీలు: 8 | వెల : 3- 00


# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

**861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**

**రూ. 15 వేల కోట్లకు పైగా విలువైన భూమిని కాపాడిన ప్రభుత్వం**

**కబ్జాలకు ఆస్కారం లేకుండా చుట్టూ ఫెన్సింగ్**

**ముఖీం గెస్ట్ హౌస్తో పాటు ఫామ్ హౌస్ కూల్చివేత**



**సంగారెడ్డి :** నగర చరిత్రలో నిలిచిపోయే భారీ ఆపరేషన్‌ను ప్రభుత్వ యంత్రాంగం శనివారం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో నిర్వహించింది. గతంలో ఎన్నడూ లేని విదంగా 861ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అధికారులతో కలిసి హైడ్రా కాపాడింది. ఈ భూమి విలువ మార్కట్లో రూ. 15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో పాటు ఇతర విభాగాలు ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఇప్పటికే ఇల్లు కట్టుకుని ఉన్న వారిని మినహాయించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇల్లు కట్టుకున్నపేదలు, సామాన్యులు ఆందోళన చెందాల్సిన పని లేదని ఎప్పటికప్పుడు మైకులో అధికారులు మైకు ద్వారా ప్రకటించాయి. దీంతో పేదలంతా ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రా ఫెన్సింగ్ కార్యక్రమానికి సహకరించారు. ఇదే సమంలో అక్కడ పాత లే ఔట్లలోని ప్లాట్ల యజమానులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. మా లే ఔట్లను కాపాడుకోడానికి మేమంతా కోర్టుకు వెళ్లి న్యాయం కోసం ఎదురు చూస్తున్నాం. ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు.. కాదు లే ఔట్లు వేశాం ఆ భూమి మాది అని అక్కడి ప్లాట్ల యజమానులు కోర్టులో పోరాడుతున్నారు. మధ్యలో ఎం. ఎ. ముఖీం అనేటోడు

- మిగతా 2లో...

# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

## జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

**ఈ నెల 20న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ**

**ఆరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న జీవన్ రెడ్డి**

**కేసీఆర్ తో పనిచేయడం తన అదృష్టమన్న జీవన్ రెడ్డి**



జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

**పేదల భూములను అరాచకంగా లాక్కుంటున్నారన్న కేటీఆర్**

**అధికారం ఎవరికీ శాశ్వతం కాదని వ్యాఖ్య**

**ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో భూ దందాకు తెరలేపారని మండిపాటు**



తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక నిషేధిత భూముల జాబితాను (22ఏ) అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం



మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చ సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుద్ది: మంత్రి సీతక్క ఫైర్

- **అంగన్వాడీ ఫోన్ల కొనుగోలులో అవినీతి ఆరోపణలను ఖండించిన మంత్రి సీతక్క**
- **మేడారం పనుల్లో అవినీతిపై సీబీఐ విచారణకు సిద్ధమని సవాల్**
- **మహిళా శిశు సంక్షేమ శాఖలో రూ.30 కోట్ల కుంభకోణం జరిగిందన్న బీఆర్ఎస్**
- **టెండర్ ధరలకు, అసలు ధరలకు పొంతన లేదని ప్రతిపక్షాల ఆరోపణ**



తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న అవినీతి ఆరోపణలపై రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు అందించిన సెల్‌ఫోన్ల కొనుగోలులో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పథకాలపై ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుతుంది అంటూ ఘాటుగా హెచ్చరించారు. ములుగులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీ టీచర్ల కోసం ఒక్కో సెల్‌ఫోన్‌ను రూ.11,650కే కొనుగోలు చేశామని, కానీ కొందరు రూ.14 వేలకు కొన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై వస్తున్న ఆరోపణలకు ఆధారాలుంటే చూపించాలని సవాల్ విసిరారు. తాను ఎక్కడా అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన మేడారం జాతర పనుల్లోనూ అవినీతి జరిగిందన్న ఆరోపణలపై స్పందిస్తూ.. అవసరమైతే దీనిపై సీబీఐ విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ నేతలు తనను ప్రలోభాలకు గురిచేయాలని చూసినా లొంగలేదని గుర్తుచేశారు. ఎన్నికల్లో తనను ఓడించడానికి వందల కోట్లు ఖర్చుపెట్టి తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు.

**రూ.30 కోట్ల కుంభకోణం జరిగిందన్న బీఆర్ఎస్**

మరోవైపు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఇటీవల మంత్రి సీతక్క శాఖలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు.

- మిగతా 2లో...

# జగిత్యాల తర్వాత జనంలోకి కేసీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 11**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరలో మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రానున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం లో బీఆర్ఎస్ నేతలుకొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ ఆయనతో భేటీ అయ్యారు. అనంత రం ఫామ్‌హౌస్ వద్ద వారు మీడియాతో మాట్లాడారు. ఈనెల 20వ తేదీ లోపే మాజీమంత్రి జీవన్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ సమ క్షంలోబీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలిసి వెళ్లినట్లు తెలిపారు. జగిత్యాలలో భారీ బహి రంగ సభలో ఈ చేరికలు జరగనున్నాయని, రాష్ట్రంలో రైతు సమస్యలు, ప్రజాసమస్యలపై దృష్టి సారిస్తూ ఈ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్లీనరీకి ముందే మరిన్ని చేరికలు ఉంటా యన్నారు. కేసీఆర్‌తో కలిసి పనిచేయడానికి జీవన్‌రెడ్డి ముందుకు వచ్చారని,ఆయనకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.'అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని' అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు.

–బీఆర్ఎస్అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో ఎర్రవెల్లి నివాసంలో మాజీమంత్రి జీవన్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఎర్రవెల్లి నివా సానికి చేరుకున్న జీవన్‌రెడ్డికి వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రులు, పార్టీ ముఖ్య నేతలు పుష్పగుచ్ఛాలందించి సాదరంగా ఆహ్వానించారు.కేసీఆర్‌తో కలిసిన సంద ర్భంలో జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతులగురించి ఆలోచన చేసే రైతు నాయకుడు, తెలంగాణ తనానినికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి జీవన్ రెడ్డి., తెలంగాణ సాధకుడు, రైతు బాంధవుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కలయిక సందర్భంగాభావోద్వేగ వాతావరణం నెలకొంది... 'తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవ సరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు..అన్నా. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా వుంది అన్నా..' అంటూ తన మనసులోని మాటను భావోద్వేగంతో వ్యక్తం చేశారు. జీవన్‌రెడ్డిని అప్యాయంగాదగ్గరికి తీసుకున్న కేసీఆర్ హృద యపూర్వకంగా



ఆలింగనం చేసుకొని, దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్‌రెడ్డి బృందాన్ని లంచ్‌కు కేసీఆర్‌ఆహ్వానించారు. ప్రస్తుతం పీసీసీ అనేది కేవలం సీఎం ఆదేశాలను అమలుచేసే ఒక విభాగంగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'పీసీసీ చేసే తప్పులకు చివరకు ఏఐసీసీని నిందించడంసరికాదని హితవు పలికారు. పార్టీ మాత్రమే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పుడు తిరోగమనంలో పయనిస్తోందని విశ్లేషించారు. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎం దుకు వెళ్తున్నానో మీకే

తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు.మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైంది? అని ప్రభు త్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్

పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించు కున్నానని జీవన్‌రెడ్డి తెలిపారు.త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ పెట్టి కేసీఆర్ సమక్షంలో తాను బీఆర్ఎస్‌లో చేరుతానని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. దాదాపు 5గంటలపాటు కేసీఆర్‌తో జీవన్‌రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రావాలని జీవన్‌రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సాను కూలంగా స్పందించారని సమాచారం.

## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

- మొదటి పేజి తరువాయి

వచ్చి అన్యాయంగా ఆ భూములను తెగనమ్ముకోడానికి ఇన్నాళ్లకు ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకట్ట వేసిందని హర్షం వ్యక్తం చేశారు.

**ముఖీం గెస్టు హౌస్‌తో పాటు.. ఫామ్ హౌస్ నేలమట్టం**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూరంలోని సర్వే నంబరు 1 నుంచి 220 వరకూ ఉన్న ప్రభుత్వభూమిలో ఎలాంటి కట్టడాలు చేయరాదని 1998లో హైకోర్టు స్పష్టమైన తీర్పు చెప్పింది. ఆ తీర్పును ఏమాత్రం లెక్క చేయకుండా 2006లో ఎం. ఎ. ముఖీం గెస్టు హౌస్ కట్టాడు. గెస్ట్ హౌస్‌తో పాటు మొత్తం 40 ఎకరాల పరిధిలో ఫార్మ్ హౌస్ నిర్మించాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి హద్దులు పెట్టాడు. ఇక అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా అవకాశం లేకుండా కాపలా పెట్టాడు. ఇక్కడితో ఆగకుండా అక్కడ భూములను తెగనమ్మడం ప్రారంభించాడు. దీంతో అక్కడి లే ఔట్లున్న వారు మళ్లీ కోర్టునాశ్రయించారు. ఈ భూమి స్వరూపాన్ని మార్చరాదని ఇరు పక్షాలకూ 2013లో హైకోర్టు స్పష్టమైన తీర్పు చెప్పింది. హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా.. 2.20 ఎకరాల్లో ముఖీం సోదరుడు ఎంఏ అజీం నిర్మించిన 6 అంతస్తుల అపార్టుమెంట్‌ను కూల్చేసింది. స్విమ్మింగ్‌పూల్‌తో సహా విలాసవంతంగా నిర్మించుకున్న గెస్టు హౌస్‌తో పాటు అక్కడ నిర్మించిన గదులను ఇంటిని.. ఇంటి చుట్టూ 40 ఎకరాల మేర గడీలు పెట్టి నిర్మించుకున్న ఫామ్ హౌస్‌ను, గుర్రాలకోసం నిర్మించిన శాలలను తొలగించారు.

**భూములు అమ్మకాలకు చెక్..**

కోర్టు తీర్పులు పెండింగ్ ఉండగా.. ఆ భూమితో ఎలాంటి సంబంధం లేని ముఖీంతో పాటు అతని అనుచరులు ఇష్టానుసారం అమ్మకాలు చేస్తుండడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది.కోర్టు ఉత్తర్వులను ఏమాత్రం లెక్క చెయకుండా ప్లాట్లుగా అమ్మేస్తున్న వారికి ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి హైడ్రా చెక్ పెట్టింది. చట్టాలంటే భయం లేకుండా.. అధికారులను లెక్క చేయకుండా ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసి అక్కడ లావాదేవీలు నిర్వహిస్తున్నముఖీం కార్యకలాపాలకు ఫుల్ స్టాప్ పెట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య 861 ఎకరాలకు ఫెన్సింగ్ వేసింది. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో హైడ్రా యంత్రాంగం ఈ భారీ ఆపరేషన్ నిర్వహించింది. ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వందల కోట్ల రూపాయిలు కొల్లగొట్టిన ముఖీంకు హైడ్రా చెక్ పెట్టింది. 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇప్పటికే కొన్ని ఇళ్లు నిర్మాణం జరిగింది. పేదలు కట్టుకున్న ఇళ్లను మినహాయించి ఖాళీగా ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కాపాడింది.

## తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుద్ది: మంత్రి సీతక్క ఫైర్

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వ పథకమైన 'పోషణ్ అభియాన్' కింద 38,130 స్మార్ట్‌ఫోన్ల కొనుగోలుకు రూ.54.19 కోట్లతో టెండర్లు పిలిచారని తెలిపారు. టెండర్‌లో 5జీ ఫోన్లు అని పేర్కొని, 4జీ మోడల్ (శాంసంగ్ ఏ06) ఫోన్లను పంపిణీ చేశారని ఆరోపించారు. ఈ ఫోన్‌కు, ప్రభుత్వం టెండర్‌లో రూ.14,215 చెల్లించేలా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ఈ లెక్కన మొత్తం కొనుగోళ్ల విలువ రూ.24 కోట్లు మాత్రమే ఉండాల్సి ఉండగా, అదనంగా చెల్లించి సుమారు రూ.30 కోట్ల అవినీతికి పాల్పడ్డారని క్రిశాంక్ ఆరోపించారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి.

## పూలే స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి



సైనిక్ పురిలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగ ఈటల మాట్లాడుతూ ఈ దేశం గర్వించే ముద్దుబిడ్డ, ఈ దేశానికే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ కి గురువుగా, మార్గదర్శకంగా నిలిచిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు..పూలే 199వ జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుపుకోవడం, ఆయన ఆశయాలను మరోసారి నేమరువేసుకొని, ఆయన త్యాగాలకు స్ఫూర్తి పొంది ఈ తరం మాత్రమే కాదు రాబోయే తరాలు కూడాత్యాగమంటే, ప్రజాహితం కోసం పనిచేయడం అంటే ఏంటో ఆయన జీవితమే ఒక ఆదర్శం. పూలే అడుగుజాడల్లో నడిచిన వారి సతీమణి సావిత్రిబా పూలే మొట్టమొదటగా దేశంలో మహిళలకు చదువు ఉంటేనే సమాజం బాగుపడుతుంది అని నమ్మి... ఆనాటి ఉన్మాదానికి వ్యతిరేకంగా, సనాతన పద్ధతులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆడపిల్లలకు చదువు చెప్పిన మొట్టమొదటి గురువు సావిత్రిబాయి పూలే.మిలటరీ, స్పేస్, అడ్మినిస్ట్రేషన్, అన్ని రంగాలతో పాటు రాబోతున్న 33% రిజర్వేషన్లలో కూడా సావిత్రిబాపూలే వేసిన పునాది భారతదేశంలోని మహిళ లోకానికి ఎంతో స్ఫూర్తినిచ్చింది. రేపు అసెంబ్లీ, పార్లమెంట్లో కూడా ఈ దేశహితం కోసం జరిగే చట్ట నిర్మాణంలో కూడా మహిళలకు 33% నరేంద్ర మోడీ చేయాలనుకున్న సంకల్పం దానికి పునాది వేసిన మహానాయకురాలు సావిత్రిబాపూలే. 200 ఏళ్ల క్రితం పుట్టిన వీరు భారతదేశానికి వెలుగు, స్ఫూర్తినిచ్చే మహనీయులు కాబట్టి ఆ మహా పురుషులు ఎన్నటికీ మరణించరు... వాళ్ళ ఆశయాలు సజీవంగానే ఉంటాయి. వాళ్ల స్ఫూర్తి ఈ దేశ యువత ఆదర్శంగా తీసుకొని ముందుకి కదలాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబా పూలే కు ఘనమైన నివాళు లర్పిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెడ్మేట్ మాజీ కార్పొరేటర్ ఉపేందర్ రెడ్డి, మాల్కాజ్గిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్, వినాయకనగర్ మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, మౌలాలి మాజీ కార్పొరేటర్ సునీత యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి, గోపు రమణ రెడ్డి, సీనియర్ నాయకులు వి కే మహేష్, మౌలాలి డివిజన్ అధ్యక్షులు శివ, , బుల్లెట్ స్వప్న, , గణేష్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వానికి ప్రాణం పోసిన మహానేత పూలే

సామాజిక సమానత్వానికి ప్రాణం పోసిన మహానేత జ్యోతిబాపూలే అని వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్ అన్నారు.పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శనివారం కోర్టులో న్యాయవాదులు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు.మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడిగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం,పొత్తూరి అనిల్ కుమార్,పెంట రాజు,పార్లపెల్లి అంజయ్య,నక్క దివాకర్,సుంకపాక నవీన్,మారుమొకం అనిల్ కుమార్,వోద్యారపు వేణు కుమార్,గుడిపెల్లి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే ఆదర్శంతో నియోజకవర్గాన్ని సాధిస్తాం



**ఆందోల్, ఏప్రిల్ 11** :సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకుని, నియోజకవర్గాన్ని సాధించేంతవరకు పోరాడాలని చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ కన్వీనర్ కాటం సంజీవయ్య పిలుపునిచ్చారు. శనివారం పూలే జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని అంగడి బజారులో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సమానత్వం కోసం, దేశ చరిత్రలో మొట్టమొదట ప్రజలు నీరాజనాలు అందుకున్న మహోన్నతమైన వ్యక్తి జ్యోతిబాపూలే అని కొనియాడారు.

## వడదెబ్బ బాధితులకు తక్షణ వైద్యం: 108 సిబ్బందికి ఆదేశాలు

**వనపర్తి, ఏప్రిల్ 11** : వనపర్తి జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో, పానగల్ మండలంలోని 108, 102 అంబులెన్స్ సేవలను జిల్లా మేనేజర్ శ్రీ రత్నమయ్య గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వడదెబ్బ బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాలని, అనారోగ్యానికి గురైన వారు 108కు కాల్ చేసిన వెంటనే సిబ్బంది స్పందించాలని ఆయన ఆదేశించారు. అంబులెన్స్‌లలో అధిక ఉష్ణోగ్రతను తగ్గించే డ్రాగ్ చిల్లర్, ఐస్ ప్యాక్, అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## పూలే జయంతి: బహుజన నేతల హాజరుతో మహబూబ్ నగర్ లో ఘనంగా వేడుకలు



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11** : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో శనివారం, 11-04-2026 న మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు పండుగ సాయన్న సామాజిక సేవ సంస్థ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కృష్ణ ముదిరాజ్, కే శివన్న, సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు బహుజన నాయకులు, కార్యకర్తలు హాజరై పూలేకు నివాళులర్పించారు.

## తమ్మర బండపాలెం జెడ్పీహెచ్ఎస్ లో పూలే జయంతి

**కోదాడ, ఏప్రిల్ 11** : శనివారం కోదాడ మండలం తమ్మర బండపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గుడిబోయిన రాజు మాట్లాడుతూ, సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడిగా జ్యోతిరావు పూలేను కొనియాడారు. కుల వివక్ష నిర్మూలన, సామాజిక సమానత్వం, మహిళల విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శప్రాయమని అన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**సూర్యాపేట, ఏప్రిల్ 11** : కోదాడ పట్టణంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా థియేటర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఓ ఖీ ఖ నా మాదిగ కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే 1848లో బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించి జ్ఞానాన్ని అందించారని, 1873లో సమానత్వపు హక్కును కల్పించారని కొనియాడారు.

## జ్యోతిరావు పూలే జయంతి: ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు

**హుజూర్‌నగర్, ఏప్రిల్ 11** : సూర్యాపేట జిల్లా, కోదాడలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు శనివారం జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పూలే స్త్రీ విద్య వ్యాప్తికి, అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి. రాంబాబు, వి. శ్రీనివాసరావు, రఘువర ప్రసాద్, టి. వీరబాబు, పొట్ట జగన్మోహన్రావు, వీ. జానయ్య, భ్రమరాంబ, నీరజ, తిరుపతమ్మ, సంగమేశ్వర ప్రసాద్, హరిబాబు, పి. రంగారావు, డి.ఎన్. స్వామి తదితరులు పాల్గొన్నారు. సామాజిక సంస్కర్తగా పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు.

## గోమాతను గౌరవించి ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి.




**న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 11. మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...** గోమాతను గౌరవించి ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని,గోవధను అంతం చేయాలని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రతి సంవత్సరం గో గౌరవ దినోత్సవం నిర్వహించి జాతీయ స్థాయిలో గౌరవం ఇవ్వాలని గో మాత గౌరవ ప్రచార యాత్ర నిర్వాహకులు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 27న జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల శ్రీనివాస్ రావు,కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## కబేలాలకు తరలిస్తున్న ఆవులను రక్షించిన దుండిగల్ బజరంగ్ దళ్ సభ్యులు...


- కాపాడిన ఆవు దూడలను ధ్యాన ఫౌండేషన్ గోశాలకు తరలింపు....





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 11 (న్యూస్ ఇండియా ప్రతినిధి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్‌పై రహస్యంగా రెండు డీసీఎం వాహనాలలో అక్రమంగా కబేళాలకు కటింగ్ కోసం తరలిస్తున్న ఆవు దూడలను దుండిగల్ బజరంగ్ దళ్ సభ్యులు రక్షించారు. మేడ్చల్ బజరంగ్ దళ్ నుండి అందిన విశ్వసనీయ సమాచారంతో అప్రమత్తమైన దుండిగల్ బజరంగ్దళ్ సంఘ సభ్యులు ప్రాణాలకు తెగించి రెండు వాహనాలను అడ్డగించచగా ఒక వాహనం రాష్ డ్రైవింగ్ తో ఒక వాహనాన్ని ఆపలేకపోయామని వారు తెలిపారు మరో వాహనం ఆపడంతో వాహనంలో ఉన్న డ్రైవర్ తోపాటు పాటు ఉన్న వ్యక్తులు అక్కడి నుంచి పారిపోగా దుందిగల్ బజరంగ్దళ్ సభ్యులు ఆవు దూడలను ఉన్న వాహనాన్ని సురక్షితంగా శంషాబాద్‌లో ధ్యాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గోశాలకు తరలించారు. అనంతరం దుండిగల్ పోలీసులకు సమాచారాన్ని తెలిపి వాహనాన్ని అప్పగించి, ఘటనపై సమాచారం అందజేశారు.
ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ నాయకులు శివ నాయక్, గాగిల్లాపూర్ చిన్న, రోహిత్ నాయక్, దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బజరంగ్ దళ్ ఉపాధ్యక్షుడు అనిల్, ఆర్ఎస్ఎస్‌కు చెందిన లక్ష్మారెడ్డి, ఆకుల విజయసాయి, యశ్వంత్ పటేల్, తురాయి భాను గౌడ్, తలారి రాజ్ కుమార్, శ్రీధర్ గౌడ్, విష్ణు సాయికిరణ్, నాగరాజ్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామాలయంలో రామకోటి ప్రారంభం.



**న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 11. మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..** మండల కేంద్రంలోనీ కోదండరామాలయ కమిటీ ఆధ్వర్యంలో రామకోటి ప్రారంభం రాయడం మొదలైందని ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు శనివారం తెలిపారు.ఈ రామ కోటి రాయాలనుకునే ఆలయానికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు.రామ రామ అని కోటి సార్లు రాయడాన్నే "రామకోటి" అంటారని, ఈ రెండక్షరాల నామం రాయడం వల్ల ఎన్నో జన్మల పుణ్యం కలుగుతుంది అర్చకులు తెలిపారు.
రామకోటి రాయడం ముక్కోటి ఏకాదశి, ప్రతి నెలలో వచ్చే పునర్వసు నక్షత్రం, ఏకాదశి, పౌర్ణమి లేదా మంగళ, గురువారాల్లో, కార్తీక మాసం, మాఘ మాసం, వైశాఖ మాసాల్లోని ముఖ్యమైన రోజుల్లో రామకోటి రాయడం మొదలుపెట్టే విశేష ఫలాలు అందుతాయని సుదర్శన చార్యులు తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో కూర్చుని మూడు సార్లు రామా రామా రామా అని నాలుగోసారి రామ అని రాయవలెను, మనసులో ఎటువంటి ఇతర విషయాలు గుర్తుకు రాకుండా రాముని గురించి ఎక్కువగా ఆలోచిస్తూ, రామనామం రాయాలని,రామకోటి పూర్తయ్యేంతవరకు ఆ రామకోటి పుస్తకాలు పూజామందిరంలో ఉంచాలి.రామకోటి పూర్తయిన తర్వాత ఆ పుస్తకాలను పట్టుకుని వెళ్ళి అయోధ్య రామ మందిరంలో సమర్పిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లా వెంటటేశ్వరరావు,పెద్దినేని వెంటటేశ్వరరావు,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ ఏప్రిల్ 11, న్యూస్ ఇండియా ప్రతినిధి:**హయత్‌నగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, విద్యార్థులు పూలే విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం బీసీ హాస్టల్‌లో కూడా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, పూలే గొప్ప సంఘ సంస్కర్తగా సమాజ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. మహిళా విద్య ప్రాముఖ్యతను గుర్తించి తన భార్య సావిత్రిబాయి పూలే గారికి విద్య నేర్పి, బాలికల పాఠశాలలను స్థాపించడం ద్వారా దేశంలో మహిళా విద్యాభివృద్ధికి పునాది వేశారని తెలిపారు. అదేవిధంగా, సమాజంలో సమానత్వం కోసం సత్య శోధక్ సమాజ్ స్థాపించి సామాజిక చైతన్యం పెంచారని పేర్కొన్నారు. ప్రతి బీసీ సంక్షేమ హాస్టల్, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పూలే పేరుతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఆయన పేరును ఏదైనా విశ్వవిద్యాలయానికి పెట్టాలని సూచించారు. డా. మక్ల మాట్లాడుతూ, పూలే గొప్ప సమాజ తత్వవేత్త, రచయితగా నిలిచారని, ఆయన రచించిన గులాం గిరీ పుస్తకం సమాజ మార్పుకు ఎంతో దోహదపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, హాస్టల్ సంక్షేమ అధికారి, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే దంపతులకు నివాళి అర్పించిన.----సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ..



**న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 11. మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..**మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని జగ్గుతండా సర్పంచ్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ అన్నారు. జ్యోతి బా పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం పంచాయతీలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ మాట్లాడుతూ... మహిళల కోసం సతీ మణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్ట మొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.
సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవి తాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారి న వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజా న్ని స్థాపించారని గుర్తు చేశారు.ఒక మహాను భావుడిని గుర్తు చేసు కోవడం మాత్రమే కాద ని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి,కంద్రాతి యాకేష్,ఈసం పావని,మక్కల దుర్గారావు,తేజావత్ రాఘవేంద్ర,గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు,బీసీ సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ కే ఎస్ ఆవిర్భవదినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ... మండల మహాసభ



**న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 11 మహబూబాబాద్ జిల్లా బయ్యారం:....** మండల కేంద్రంలోని వేజెల్ల సైదులు రా భవనంలో రైతు సంఘం మండల మూడవ మహా సభ జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రైతు సంఘ జెండా. రైతు సంఘ సీనియర్ నాయకులు గుగులోతు బిచ్చ జెండాఎగరవేసి మహాసభను ప్రారంభించారు. అనంతరం మంకెన తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభ రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షులు నంబూరు మధు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు గాని నేటికీ కొనుగోలు నత్తనడకగా నడుస్తున్నాయని, కొనుగోలు తక్షణమే చేయాలని, మొక్కజొన్నలు ఎకరానికి 26 క్వింటాల యాభై కేజీలను కొనుగోలు చేస్తామని నిబంధనలను తక్షణమే తొలగించి రైతు ఎంత పండిస్తే అంత పంటను కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అధిక దిగుబడి పండించిన ఎకరాకు 50 కింటాలు పండించిన ఉత్తమ రైతుని సన్మానం చేసిన మంత్రులు, అదే రైతు పండించిన పంటను 26 కింటల 50 కేజీలు కొనుగోలు చేస్తాం అనటం విడ్డూరంగా ఉందని వారు ఎద్దేవా చేశారు. కావున రైతు దగ్గర నుండి రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయాలని, సకాలంలో డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలని, రైతుబంధు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నూతన రైతు సంఘ అధ్యక్షు కార్యదర్శిగా నంబూరు మధు, మంకెన తిరుపతిరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాధవరావు, లింగారెడ్డి, మోహన్, పవన్ అప్పయ్య, సత్తిరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం .



**వరంగల్ సిటీ బ్యూరో. న్యూస్ ఇండియా ప్రతినిధి. (రవీందర్)**
గౌరవనీయులు శ్రీ చేకిలం ఉపేందర్ ప్రముఖ సీనియర్ న్యాయవాదికి సన్మానం
శుక్రవారం తేదీ 10-4-2026 రోజున హనుమకొండలోని వరంగల్ జిల్లా కోర్టు యందు అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించ బడినవి
ఆ ఎన్నికల్లో శ్రీ గోవిందరాజుల గుట్ట వాస్తవ్యులు ప్రముఖ సీనియర్ న్యాయవాది అయిన గౌరవనీయులు శ్రీ చేకిలం ఉపేందర్ వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా భారీ మెజారిటీతో గెలవడం జరిగినది
పై కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ గోవిందరాజుల (గుట్ట) దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాసా స్వామి మరియు ఓడ పెల్లి శ్యామ్ కృష్ణ మరియు సీనియర్ న్యాయవాది ఎర్రం శెట్టి శ్రీ రాఘవరావు ల ఆధ్వర్యంలో ఈరోజు ప్రముఖ సీనియర్ న్యాయవాది శ్రీ ఉపేందర్ ని వారి స్వగృహమందు శ్రీ గోవిందరాజ స్వామి శేష వస్త్రంతో అదే విధంగా భారీ గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగినది
శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ అర్చకులు వారియోగుల లక్ష్మణస్వామి.
జగన్నాథం రాము స్వామి. వారియోగుల ప్రసాద్ స్వామి లతోపాటు స్థానికులు బండా శ్రీనివాస్. చెన్నూరి నటరాజ్. హరిదాస్యం సురేష్. లెల్లెల కిరణ్ కుమార్. ప్రముఖ న్యాయవాదులు ఓడ పెల్లి శ్రీనివాసులు. జున్ను రాబర్ట్. స్థానికులు పెద్ద ఎత్తున విచ్చేసి సన్మాన మహోత్సవంలో పాల్గొనడం జరిగినది
వరంగల్ జిల్లా బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా భారీ మెజార్టీతో ఎన్నిక కాబడ్డ గౌరవనీయులు ప్రముఖ సీనియర్ న్యాయవాది శ్రీ చకేలం ఉపేందర్ ని శ్రీ గోవిందరాజస్వామి ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ శరగోప ప్రసాదాలు అందించి మంగళాశాసనం గావించడం జరిగినది .

# మహనీయుల ఆశయాలు కొనసాగించాలి : డిప్యూటీ రీజినల్ మేనేజర్ శంకర్..

**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ ఏప్రిల్ 11, న్యూస్ ఇండియా ప్రతినిధి:** మహనీయుల ఆశయాలు కొనసాగించాలని డిప్యూటీ రీజినల్ మేనేజర్ శంకర్ అన్నారు. హయత్ నగర్ --1 డిపోలో 19వ శతాబ్దపు తొలి తరం సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సహాయ రీజినల్ మేనేజర్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూలే గారు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి అపారమని కొనియాడారు. విద్య ద్వారా సమాజాన్ని మార్చాలన్న సంకల్పంతో ఆయన పనిచేశారని, మహిళా విద్యకు పునాది వేసిన మహానుభావుడని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలే గారికి విద్య నేర్పించి దేశంలో



తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలబెట్టిన ఘనత పూలే గారిదేనని తెలిపారు. మహనీయుల ఆశయాలను అందరూ కొనసాగిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్లు సరస్వతి, శ్రీనివాస్, నర్సింహ, వామనరెడ్డి, నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, ఏప్రిల్ 11, న్యూస్ ఇండియా ప్రతినిధి:**ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ నగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మినర్సింహా స్వామి దేవాలయంలో 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ అభివృద్ధి, ప్రాంతీయ సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సోమిరెడ్డి, కాలనీ కన్వీనర్ పుల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోనుగోటి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు పాపారావు, వెంకట రమణ, ఆలయ వైస్ చైర్మన్లు ఇందిరా రెడ్డి, రమారెడ్డి, వెంకట్రావు, నారాయణ, గోపాల్ రావు, కాంతారావు, కాలనీ సభ్యులు మంద ప్రభాకర్ యాదవ్, సుభాష్, శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్ గౌడ్, కృష్ణ, రమేష్ బాబు, బి.యన్.రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పోచమ్మ దేవి ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు ధనరాజ్, నవీన్, వికాస్, కాశిరెడ్డి, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, పవన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ సహా పలువురు నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### మధిర నియోజకవర్గ స్వేరో ఆధ్వర్యంలో...

**న్యూస్ ఇండియా ప్రతినిధి:**చింతకాని మండలం పరిధిలో నాగులవంచ గ్రామంలో శనివారం నాడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిరస్వేరో ఇంచార్జ్ సోమపొంగు శ్యామ్ సుందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. మరియు విద్యావేత్త. అణగారిన వర్గాలు, దళితులు మరియు స్త్రీల విద్య, హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి, 1873లో "సత్యశోధక్ సమాజ్"ను స్థాపించి



సామాజిక సమానత్వం కోసం పోరాడారు. సామాజిక కృషితో కుల వివక్షకు వ్యతిరేకంగా, శూద్ర, దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. స్త్రీ విద్యతో భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి స్త్రీల చదువు కోసం పాఠశాలలు స్థాపించారు. సామాజిక సేవల కారణంగా ప్రజలు ఆయన్ను "మహాత్మ" (మహాత్ముడు) అని పిలుచుకున్నారు. ఆయన వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు మరియు అంటరానితనం నిర్మూలనకు ఎంత కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ స్వేరో ఇంచార్జ్ సోమపొంగు శ్యామ్ సుందర్,తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, రైతు ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు కోలేటి నాగేశ్వరావు, చింతకాని మండల బిజెపి అధ్యక్షుడు కొండ గోపి, మాతంగి రాజేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# తిర్లాపురంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**న్యూస్ ఇండియా ప్రతినిధి:**చింతకాని మండలం, తిర్లాపురం గ్రామంలో పశువులను గాలికుంటు (ఫుట్ అండ్ మౌత్) వ్యాధి నుండి రక్షించేందుకు శనివారం గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ పి.వి.సి నాగులవంచ ఆధ్వర్యంలో చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువులకు సోకే ప్రధాన వ్యాధుల్లో ఒకటని, సమయానికి నివారణ చర్యలు తీసుకోకపోతే పశువులు, దూడలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. గ్రామంలో మూడు రోజుల పాటు టీకాల పంపిణీ చేపడుతున్నామని, పాడి రైతులు తప్పకుండా ఈ టీకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి పికోర్నా విరిడే వైరస్ వల్ల వస్తుందని, కలుషితమైన నీరు, ఆహారం ద్వారా వ్యాప్తి చెందుతుందని వివరించారు. అందువల్ల పశువులకు శుభ్రమైన ఆహారం, నీరు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే, పశువుల నోరు, కాళ్ల మధ్య వచ్చే పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, బోరోగ్లిజరిన్ పేస్ట్ రాయాలని సూచించారు. అవసరమైతే పెన్సిలిన్ వంటి యాంటిబయోటిక్ మందులు ఇవ్వాలని, హోమియోపతి చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయిస్తే గాలికుంటు వ్యాధి నివారించవచ్చని, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శ్రీనివాస్, ఎల్.ఎస్.ఏ శిల్ప, ఓ.ఎస్ నాగమణి, ప్రభాకర్, గోపాలమిత్ర నాదెళ్ల శౌరి, భూషయ్య, హనుమంతరావు, సీతారాములు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిర్లాపురం గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**న్యూస్ ఇండియా ప్రతినిధి:**చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలో శనివారం నాడు తిర్లాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి పూలదండ వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.....మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుకుంటారు. 19వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, విద్యారంగ సంస్కర్త, మరియు కుల వ్యతిరేక ఉద్యమకారుడైన పూలే, మహిళా విద్య మరియు దళిత/బహుజన అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన సేవలకు గుర్తుగా ఈ రోజును స్మరించుకుంటారు. జననం ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు.

సామాజిక సేవలో భాగంగా అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు.

స్త్రీ పట్ల విద్య కోసం తన భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి 1848లో పుణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు.

సత్యశోధక్ సమాజ్ ఆధ్వర్యంలో సమాజంలో సమానత్వం కోసం 'సత్యశోధక్ సమాజ్' (సత్య శోధక సమాజం) ను స్థాపించారు.

జ్యోతిరావు పూలే సామాజిక సేవలను గుర్తించి, 1888లో 'మహాత్మా' బిరుదు ఇచ్చి సత్కరించారు.

జ్యోతిరావు పూలే గురించి భావితరాలకు ఈ సందర్భంగా తెలియజేశారు బ్రాహ్మణాధిస్వాతిపత్యాన్ని వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధించవలసిరావడంతో ఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావ్‌పూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులటైన గోవింద్, వల్వేకర్‌ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు.

## వెంకటాపూర్ గ్రామంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**న్యూస్ ఇండియా శ్రీరంగాపూర్:**శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆధునిక భారతదేశ రాజకీయ సామాజిక విప్లవకారుడు సంఘసంస్కర్త. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా పూలమాల వేయడం జరిగింది.

బడుగు, బలహీన వర్గాలు మహిళల అభ్యున్నతికై వారికి అండగా నిలిచి.. అందరికీ చదువు ఎంతో అవసరమని ఎన్నో పాఠశాలలను నెలకొల్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఈ కార్యక్రమంలో పరశురాముడు స్వామి అశోక్ మాజీ ఎంపిటిసి దామోదర్ గౌడ్ గ్రామ ఉపసర్పంచ్ సామిల్ నరసింహ రాజేష్ కుమ్మరి పరుశురాం శంకర్ నాయుడు రాముడు రాజు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమలో మోసం... యువతి ఆత్మహత్యాయత్నం



**న్యూస్ ఇండియా పెబ్బేర్:**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నిఖిత(24)అనే యువతి ప్రేమలో మోసపోయి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళితే నిఖిత ప్రేమించిన జుర్రు మహేష్(27) అనే యువకుడు, మరో యువతిని వివాహం చేసుకుని ఆచూకీ లేకుండా వెళ్లిపోయినట్లు మహేష్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంలో న్యాయం కోసం నిఖిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఫిర్యాదు చేసి నెల రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన నిఖిత, శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే గమనించిన తల్లిదండ్రులు ఆమెను ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం చికిత్స పొందుతోంది.

మీడియాతో మాట్లాడిన నిఖిత నాకు అతనే కావాలి అంటూ భావోద్వేగానికి లోనైంద తనను ప్రేమించిన యువకుడి కుటుంబ సభ్యులు తమ మధ్య దూరం కల్పించారని ఆమె ఆరోపించింది. నేనంటే అతనికి చాలా ఇష్టమని, అతని కనబడకుండా వాళ్ల తల్లిదండ్రులు, మేనమామ మహేష్ దాచి పెట్టారని తెలియజేసింది.

ఈ ఘటనపై పోలీసులు స్పందించిన యువతికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**న్యూస్ ఇండియా పెబ్బేర్:**పెబ్బేరు మున్సిపాలిటీలో శనివారం శ్రీ జ్యోతిరావు పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా జ్యోతిరావు పూలే యువజన సంఘం మత్స్యకార సహకార సంఘం సభ్యులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మర్చిపోవాలని వారి ఆశయ సాధనలో పాలుపంచుకోవాలని కోరారు జ్యోతిరావు పూలే చేసిన సేవలను వారు కొనియాడారు కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం సభ్యులు చింతకాయల కురుమూర్తి, గోనెల బాలస్వామి, సహదేవుడు, చింతకాయల మహేష్, ఎస్ శ్రీనివాసులు, బీముడు, తిరుపతయ్య, సాయన్న, శివ, మరియు జ్యోతిరావు పూలే యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# ఎడిటోరియల్

## కష్టాల కడలిలో కరెంటు కార్మికులు

'ఎగిరెగిరి దంచినోడికి అదే కూలి.. ఎగరకుండా దంచినోడికి అదే కూలి' అన్నట్లు ఎసిలో కూర్చునోళ్లకు అదే కూలి. ఎండనక, వాననకా, రాత్రనక, పగలనక కరెంటు కోసం చెట్లు పుట్టలు ఎక్కెటోళ్లకు అదే కూలి, కాదు అంతకన్నా తక్కువ కూలీ అదేంది అనుకుంటున్నారా ఇది నిజం. కింద కూసోని పని చెప్పేటోళ్లకు పైసలెక్కువ, అదే కరెంటు స్తంభాలెక్కి పనిచేసే కార్మికులకు తక్కువ జీతం, ఎక్కువ శ్రమ, గ్యారెంటీలేని జీవితం ఎప్పుడు ఏమవుతుందో అర్థంకాని పరిస్థితి ఇన్ని ఇబ్బందులను తట్టుకొని కూడా శ్రమిస్తున్నారంటే నిజానికి కరెంటు కార్మికులకు మనం సెల్యూట్ చేయాల్సిన అవసరం ఉంది. ఒక పది నిమిషాలు కరెంటు పోతే మనం అల్లాడిపోతం, అంతేకాదు మనం 12 గంటలు డ్యూటీ చేస్తేనే అయోమయం అయిపోతాం. మరి అలాంటిది కరెంటు కార్మికుల పరిస్థితి ఎప్పుడైనా చూశారా? మన దేశంలో ఎక్కువ కష్టపడేది ఎవరంటే మొదటగా సైనికులు, ఆ తర్వాత పోలీసులు, కరెంటు కార్మికులు కూడా అత్యధికంగా శ్రమించేవారే. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఎండైనా, వానైనా, రాత్రైనా ప్రమాదకరమైన పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలెక్కి పని చేయడం చిన్న విషయం కాదు. ఒక్క చిన్న తప్పిదం జరిగినా ప్రాణానికి ముప్పు. అయినా కూడా వాళ్లు పనిచేస్తూనే ఉంటారు, ఎందుకంటే సమాజం నడవడానికి వాళ్ళు చేయడం ఎంతో అవసరం లేదంటే అంత చీకటిమయం. మరి అంత శ్రమించేవారికి జీతం ఎందుకు తక్కువ అనుకుంటున్నారా అదే మరి సమస్య ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సింది. 'ఒక గుడ్డివాడికి చూపు రాగానే మొట్టమొదట విసిరేసేది అప్పటివరకు సహాయపడిన చేతికర్రనే' అన్నట్లు ఓడిపోయినా నాయకులకు, గెలిచినా నాయకులకు కరెంటు కార్మికులు చేతికర్రలాంటోళ్ళు వాళ్ళకి పదవి రాగానే కరెంటు కార్మికులను కంటికి కనపడకుండా తిరుగుతారు. అప్పటిదాకా మేము ఉన్నాం మీకు అది చేస్తాం ఇది చేస్తాం అన్నోళ్లే ఆఖరికి ఏమి చేయలేని పరిస్థితి. ఈ కార్మికుల కష్టాలు ఎవరికీ చెప్పుకోవాలో అర్థంకాక కకావికలం అవుతున్నారు.

కెసిఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేస్తాం అనగానే కార్మికులకు ఇక మాకు మంచిరోజులు వచ్చినాయి అనుకుండ్రు. తీరా చూస్తే మళ్ళీ మొదటికి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత హోదా కల్పించమని ఏండ్లతరబడి మొత్తుకున్నా ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఇగ చేస్తాం అగ చేస్తాం అని చెప్పుడే తప్ప చేసింది ఏమీలేదు. గత 18 ఏళ్లకు పైగా తెలంగాణ విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా సేవలందిస్తున్నవారు అప్పటి తెలంగాణ ఉద్యమ సమయంలో, వీరి సేవలను క్రమబద్ధీకరిస్తామని అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చారు. ఆ హామీ నెరవేరకపోవడంతో, 2016లో విద్యుత్ కార్మిక సంఘాలతో కలిసి నిరసన తెలిపారు. నిరసన కారణంగా జులై 28, 2017న పారిశ్రామిక వివాదాల చట్టం, 1947లోని సెక్షన్ 12(3) ప్రకారం ఒప్పందం కుదిరింది. జులై 29, 2017న సంస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతవరకు చూస్తే సమస్య పరిష్కారం దిశగా వెళ్లినట్టే కనిపించింది. అయితే, 'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు' కొందరు నిరుద్యోగ యువకులు దీనిని హైకోర్టులో సవాలు చేసి నీరుగార్చేలా చేశారు. సెప్టెంబర్ 18, 2018న హైకోర్టు కార్మికులకు అనుకూలంగా తీర్పునిస్తూ, సెక్షన్ 12(3) ప్రకారం ఈ సమస్యలను పరిష్కరించుకునే అధికారం విద్యుత్ సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వానికి, కార్మిక సంఘలకు ఉందని స్పష్టం చేసింది. అప్పటి సిఎం అసెంబ్లీలో, గవర్నర్ ప్రసంగం ద్వారా 23,667 మంది కార్మికులను క్రమబద్ధీకరించినట్లు ప్రకటించారు. కానీ కార్మికుల రెగ్యులరైజేషన్ అనే ప్రక్రియ అనేక మలుపులు తిరుగుతూ కార్మికులకు పూర్తిస్థాయి క్రమబద్ధీకరణకు బదులుగా, పాత ఉత్తర్వులను రద్దు చేసి, ఫ్యాక్టరీల చట్టం 1946 స్టాండింగ్ ఆర్డర్స్ సర్వీస్ రూల్స్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల అధికారికంగా శాశ్వత హోదా లేకుండానే కార్మికులకు వేతనాలు చెల్లిస్తున్నారు. 'చెప్పుకొని మురువుచూసుకొని ఏడువు' అన్నట్లు వీరు సమాజం దృష్టిలో శాశ్వత ఉద్యోగులే కానీ, ప్రభుత్వ దృష్టిలో మాత్రం కాదు. కానీ మేమేమీ అదనంగా అడగడం లేదు సార్.. ఇప్పుడు తీసుకుంటున్న జీతాలకే (కరెంట్ పే స్కేల్‌కి) మమ్మల్ని రెగ్యులర్ పోస్టుల్లోకి తీసుకోండి అనేదే మా విజ్ఞప్తి. ప్రభుత్వంపై భారం లేకుండా, మా బతుకుల్ని గాడిలో పెట్టాలనే మా కోరిక మాత్రమే.. అంతే అని అంతలా వేడుకున్నా కూడా ప్రభుత్వం కరుణించకపోవడం.. ఇది మాత్రం కరెంట్ కార్మికుల దౌర్భాగ్యమే అనాలి. ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే.. విధి నిర్వహణలోనే ఎంతోమంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. మా ఆర్టిసన్ కార్మికుల్లో ఃవఇష్ట్ర, డిప్లొమా, పిజిలు చేసినవాళ్లు కూడా ఉన్నారు. అయినా సరే వారికి సరైన కేడర్ లేకుండా, గౌరవం లేకుండా పని చేస్తున్నారు. వారిని కూడా గౌరవించి, సమాలోచన చేసి, తగిన చర్యలు తీసుకోవాలని, కనీసం మాకు ప్రభుత్వం పాత సర్వీస్ రూల్స్ అమలు చేసి, మా జీవితాల్లో వెలుగులు నింపండని ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# స్క్రీన్ లైఫ్ వర్సెస్ ఫిట్నెస్

మెడ, భుజాల నొప్పులకు వ్యాయామాలే పరిష్కారం!ఇప్పటి డిజిటల్ ప్రపంచంలో మెడ, భుజాల నొప్పి ఒక సాధారణ సమస్యగా మారింది. పని కోసం గంటల తరబడి కంప్యూటర్ ముందు కూర్చోవడం, ఫోన్ వినియోగం, ట్రాఫిక్‌లో ఒత్తిడితో ప్రయాణాలు వంటి కారణాలతో లక్షలాది మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. తప్పు భంగిమ, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కండరాల ఒత్తిడి, రోజువారీ జీవిత ఒత్తిడి వంటి అంశాలు ఈ నొప్పులకు దారితీస్తున్నాయి. ఈ సమస్యలు నిద్రను దెబ్బతీయడమే కాకుండా కదలికలను తగ్గించి తలనొప్పులకు కూడా కారణమవుతాయి. అయితే కొన్ని సులభమైన వ్యాయామాలతో ఈ సమస్యలను తగ్గించుకోవచ్చు. ఈ వ్యాయామాలను కొద్ది నిమిషాల పాటు చేయడం ద్వారా గట్టిపడిన కండరాలను చాచడం, బలపరచడం, శరీర సమతుల్యతను పునరుద్ధరించడం సాధ్యమవుతుంది. ఇవి నొప్పి తగ్గించడమే కాకుండా భవిష్యత్తులో సమస్యలను నివారించడంలో కూడా సహాయపడతాయి. మెడ, భుజాల నొప్పిని తగ్గించే కొన్ని సులభమైన వ్యాయామాలు ఇలా ఉన్నాయి.



### మెడ టిల్ట్స్

మెడ టిల్ట్స్ వ్యాయామం స్క్రీన్ ముందు ఎక్కువసేపు ఉండడం వల్ల గట్టిపడే మెడ పక్క కండరాలపై ప్రభావం చూపుతుంది. నిటారుగా కూర్చుని లేదా నిలబడి, భుజాలను రిలాక్స్‌గా ఉంచాలి. నెమ్మదిగా తలను ఒక వైపుకు వంచి, చెవిని అదే వైపు భుజానికి దగ్గర చేయాలి. 15 నుంచి 30 సెకన్ల పాటు ఆ స్థితిలో ఉండి సమంగా శ్వాస తీసుకోవాలి. తరువాత మరో వైపుకు కూడా ఇదే విధంగా చేయాలి. ప్రతి వైపుకు 3 సార్లు చేయడం మంచిది. ఇది రోజులో పలుమార్లు, ముఖ్యంగా ఉదయం లేవగానే లేదా నిద్రకు ముందు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి రక్త ప్రసరణ మెరుగవుతుంది.

### షోల్డర్ రోల్స్

ల్యాప్‌టాప్ ముందు వంగి కూర్చోవడం వల్ల పైభాగం వెన్ను, భుజాల కండరాలు గట్టిపడతాయి. షోల్డర్ రోల్స్ ఈ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. నిలబడి లేదా సౌకర్యంగా కూర్చుని, శ్వాస తీసుకుంటూ భుజాలను చెవుల వైపు పైకెత్తి తరువాత ముందుకు గుండ్రంగా తిప్పాలి. 10-15 సెకన్ల పాటు ఇలా చేసి, తరువాత వెనుకవైపు తిప్పాలి. ప్రతి దిశలో 5-10 సార్లు చేయాలి. దీన్ని రోజుకు రెండు సార్లు చేయడం ద్వారా రక్తప్రసరణ పెరిగి భంగిమ మెరుగుపడుతుంది.

### చిన్ టక్స్

ఫోన్ వినియోగం వల్ల వచ్చే ఫార్వర్డ్ హెడ్ పొజిషన్‌ను సరిచేయడంలో చిన్ టక్స్ ఉపయోగపడతాయి. నిటారుగా కూర్చుని తలను కదపకుండా గడ్డాన్ని వెనక్కి తీసుకురావాలి. 5 సెకన్ల పాటు ఆ స్థితిలో ఉంచి వదలాలి. రోజుకు 2-3 సార్లు ప్రతి సారి 10 రిపిటేషన్లు చేయాలి. ఇది మెడ కండరాలను బలపరచి నొప్పిని తగ్గిస్తుంది.

### అక్రాస్ ది చెస్ట్ స్ట్రెచ్

భుజాలు వంగిపోవడం వల్ల గట్టిపడే కండరాలను సడలించడంలో ఈ వ్యాయామం సహాయపడుతుంది. ఒక చేతిని భుజాల ఎత్తులో సూటిగా ముందుకు చాపి, మరో చేతితో దాన్ని ఛాతీ వైపు నెమ్మదిగా లాగాలి. 20-30 సెకన్ల పాటు ఉంచి, ప్రతి వైపుకు 3-5 సార్లు చేయాలి. ఇది భుజాల కండరాలను రిలాక్స్ చేస్తుంది.

### ఈర్ టు షోల్డర్ స్ట్రెచ్

ఈ వ్యాయామం మెడ కండరాలను సడలిస్తుంది. తలను నెమ్మదిగా ఒక వైపు వంచి, అవసరమైతే చేతితో స్వల్ప ఒత్తిడి ఇవ్వాలి. 20-40 సెకన్ల పాటు ఉంచి, ప్రతి వైపుకు 3 సార్లు చేయాలి. ఇది ఒత్తిడి వల్ల వచ్చే తలనొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది.

### సీటెడ్ ట్విస్ట్

ఈ వ్యాయామం వెన్నెముకను సడలించి మెడ, భుజాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది. కుర్చీలో కూర్చుని, ఒక చేతిని ఎదురుగా ఉన్న మోకాలిపై ఉంచి, మరో చేతిని వెనుక ఉంచి శరీరాన్ని మెల్లగా తిప్పాలి. ప్రతి వైపుకు 20-30 సెకన్ల పాటు 3 సార్లు చేయాలి. ఇది ఎక్కువసేపు కూర్చునే వారికి ఎంతో ఉపయోగకరం.

### చైల్డ్ పోజ్

ఈ యోగా భంగిమ మొత్తం శరీరాన్ని రిలాక్స్ చేస్తుంది. మోకాళ్లపై కూర్చుని, ముందుకు వంగి చేతులను ముందుకు చాపి నుదుటిని నేలపై ఉంచాలి. 30-60 సెకన్ల పాటు లోతుగా శ్వాస తీసుకోవాలి. రోజుకు 3-5 సార్లు చేయడం ద్వారా శరీర ఒత్తిడి తగ్గుతుంది.

ఈ సరళమైన వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా మెడ, భుజాల నొప్పులను సమర్థవంతంగా నియంత్రించవచ్చు. సరిగ్గా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుంది.

# మజ్జిగ తాగితే మంచిదా!


పెరుగు, మజ్జిగ... దాదాపు ఒకే రకమైన పోషకాలను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, ఈ రెండింటిలో ఏది మంచిది అనే సందేహం చాలా మందికి కలుగుతుంది. కేవలం పెరుగుకు నీళ్ళు కలపడం ద్వారా దానిని మజ్జిగగా మార్చవచ్చు. కానీ అలా చేయడం వల్ల పెరుగు గుణాలు కూడా మారుతాయా? సమాధానం అవును. వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచడానికి పెరుగు, మజ్జిగ రెండూ మంచివే అయినప్పటికీ, వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఏది ఉత్తమమో చూద్దాం. ఎండలు మండిపోతున్న వేళ మన ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వేసవిలో చల్లదనం కోసం అందరూ పెరుగు లేదా మజ్జిగను ఆశ్రయిస్తారు. అయితే ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో తప్పక తెలుసుకోవాలి. పెరుగు , మజ్జిగ రెండూ పాల ఆధారిత ఉత్పత్తులే. ఒకే కూర్పును కలిగి ఉంటాయి. దాదాపు ఒకే రకమైన పోషకాలను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, ఈ రెండింటిలో ఏది మంచిది అనే సందేహం చాలా మందికి కలుగుతుంది. కేవలం పెరుగుకు నీళ్ళు కలపడం ద్వారా దానిని మజ్జిగగా మార్చవచ్చు. కానీ అలా చేయడం వల్ల పెరుగు గుణాలు కూడా మారుతాయా? సమాధానం అవును. 1. హైడ్రేషన్: మజ్జిగలో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది. ఎండల వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గినప్పుడు మజ్జిగ తాగడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. పెరుగు చిక్కగా ఉండటం వల్ల అది శరీరానికి నీటిని అందించడంలో మజ్జిగ అంత ప్రభావవంతంగా ఉండదు. 2. జీర్ణక్రియ : పెరుగు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇది కొన్నిసార్లు వేసవిలో కడుపులో భారాన్ని కలిగిస్తుంది. మజ్జిగ తేలికగా జీర్ణం కావడమే కాకుండా, మనం తిన్న ఆహారం త్వరగా అరగడానికి సహాయపడుతుంది.





మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, అల్లం కలిపితే జీర్ణశక్తి రెట్టింపు అవుతుంది. 3. శరీర ఉష్ణోగ్రత: ఆయుర్వేదం ప్రకారం, పెరుగు స్వభావరీత్యా కొంత వేడిని కలిగిస్తుంది. కానీ దానిని చిలికి మజ్జిగలా మార్చినప్పుడు అది శీతలీకరణ ప్రభావాన్ని ఇస్తుంది. అందుకే వేసవిలో పెరుగు కంటే మజ్జిగ తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది. 4. బరువు నియంత్రణ: పెరుగులో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు లేదా క్యాలరీలను తగ్గించుకోవాలనుకునే వారు మజ్జిగను ఎంచుకోవడం ఉత్తమం. ఇందులో ప్రోటీన్లు ఉన్నప్పటికీ క్యాలరీలు చాలా తక్కువ. 5. పోషక విలువలు: ఎముకల బలానికి, దంతాల ఆరోగ్యానికి అవసరమైన క్యాల్షియం పెరుగులో పుష్కలంగా ఉంటుంది. మీకు క్యాల్షియం లోపం ఉంటే పెరుగు మంచిది. కానీ ఎండల నుండి ఉపశమనం కావాలంటే మాత్రం మజ్జిగనే మేలు. మొత్తానికి వేసవిలో మజ్జిగ సంపూర్ణ పానీయం. అయితే మీరు పెరుగు తినాలనుకుంటే మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం మంచిది, రాత్రిపూట పెరుగు తినడం వల్ల శ్లేష్మం పెరిగే అవకాశం ఉంది. ప్రతిరోజూ కనీసం రెండు గ్లాసుల పలచని మజ్జిగ తాగడం వల్ల మీ ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.

# ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా..?



ఆపిల్ ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగితే మీ కొంప మునిగే అవకాశం ఉంది.. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ అద్భుత ఫలం గురించి వైద్య నిపుణులు ఏమంటున్నారు. ఈ పండులో ఉన్న పోషకాలు ఏంటి? అసలు ఆపిల్ తిన్న తర్వాత నీళ్లు ఎందుకు తాగకూడదు? రోజుకో ఆపిల్ తింటే డాక్టర్ అవసరం ఉండదు అన్నది నానుడి. ఆపిల్ కేవలం ఒక పండు మాత్రమే కాదు.. అది ఒక అద్భుత ఔషధం. మన ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, విజ్ఞాన శాస్త్రంలో గురుత్వాకర్షణ శక్తిని కనిపెట్టడానికి కూడా ఇదే కారణమైంది. చాలా మంది ఆపిల్ తిన్న వెంటనే దాహంగా ఉందని నీళ్లు తాగుతుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది అత్యంత ప్రమాదకరమైన అలవాటు. ఆపిల్ తిన్న వెంటనే నీళు తాగడం వల్ల కడుపులోని జీర్ణరసాలు పలచబడతాయి. దీనివల్ల ఆహారం సరిగ్గా అరగకపోవడంతో పాటు కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ రుగ్మతలు, గుండెల్లో మంట వంటి సమస్యలు తలెత్తుతాయి. ఆపిల్ తిన్న తర్వాత కనీసం 30 నుండి 60 నిమిషాల వరకు నీళ్లు తాగకపోవడమే ఉత్తమం. ఒకవేళ తప్పనిసరి అయితే కేవలం ఒక గుక్కెడు నీరు మాత్రమే తీసుకోవాలి. ఆపిల్ పండు ఇప్పుడే పుట్టింది కాదు.. దీనికి వేల ఏళ్ల చరిత్ర ఉంది. వృక్షశాస్త్రవేత్తల ప్రకారం.. ఆపిల్ మొట్టమొదట మధ్య ఆసియాలోని కజకిస్తాన్‌లో క్రీ.పూ. 10,000 ప్రాంతంలో కనిపించింది. ప్రాచీన భారతీయ వైద్య గ్రంథం చరక సంహితలో కూడా ఆపిల్ ప్రస్తావన ఉంది. మన పూర్వీకులు దీనిని శరీరాన్ని చల్లబరిచే పండుగా గుర్తించారు. సర్ ఐజాక్ న్యూటన్ తలపై ఆపిల్ పడటంతోనే ఆయన గురుత్వాకర్షణ నియమాన్ని కనుగొన్నారన్న సంగతి మనందరికీ తెలిసిందే. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7,500 రకాల ఆపిల్స్ అందుబాటులో ఉన్నాయి. ఒక సాధారణ పరిమాణంలో ఉండే ఆపిల్ మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలను అందిస్తుంది. ఇందులో 52 కేలరీలు, 13.8 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. 2.4 గ్రాములు ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విటమిన్ సి, పొటాషియం, మాంగనీస్, రాగి పుష్కలంగా ఉంటాయి. ఇందులోని ట్రిప్టోఫాన్ నిద్రలేమి, ఒళ్లు నొప్పులను తగ్గించి మానసిక ప్రశాంతతను ఇస్తుంది.

# పర్ఫెక్షన్ కోసం వెనకడుగేసిన ఎన్టీఆర్



యంగ్ టైగర్ ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో భారీ ప్రాజెక్ట్ డ్రాగన్ ప్రస్తుతం అనూహ్యంగా వార్తల్లో నిలిచింది. ఈ నెలలో ప్రారంభం కావాల్సిన కీలక షూటింగ్ షెడ్యూల్ అకస్మాత్తుగా నిలిచిపోవడంతో, సినిమా రిలీజ్ పై సందేహాలు నెలకొన్నాయి. ఇప్పటికే ప్రకటించిన రిలీజ్ డేట్ మిస్ అయ్యే అవకాశాలు కనిపిస్తుండటంతో అభిమానుల్లో కొంత నిరాశ నెలకొంది.

**లుక్ తో అసంతృప్తి**

అయితే ఈ బ్రేక్ వెనుక ఉన్న కారణం ఏదో నార్మల్ రీజన్ కాదు. సినిమా కోసం రెడీ చేసిన కొత్త లుక్ విషయంలో ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇద్దరూ పూర్తిగా సంతృప్తి చెందకపోవడంతో షూట్‌ను ఆపాలని డిసైడ్ అయ్యారట. పర్ఫెక్షన్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, లేటైనా సరే బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వాలనే దృఢ సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.



**మే లో కొత్త షెడ్యూల్**

కాగా ఈ సినిమాలో ఎన్టీఆర్ పలు వేరియేషన్లలో కనిపించనున్నారని తెలుస్తోంది. మల్టిపుల్ లుక్స్‌తో పాటు కొత్త గెటప్స్‌పై ప్రయోగాలు జరుగుతుండటంతో, ఆయన కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన పాత్రగా నిలవొచ్చనే అంచనాలను పెంచుతోంది. అభిమానులు కూడా ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ స్కేల్ పరంగా కూడా డ్రాగన్ ఓ భారీ ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక కీలక షెడ్యూల్ పూర్తి చేసిన యూనిట్, ఇటీవల శంషాబాద్ సమీపంలోని ఆలయంలో వారం రోజులపాటు షూటింగ్ నిర్వహించింది. ప్రస్తుతం నగర అవుట్‌స్కర్ట్స్‌లో భారీ సెట్ నిర్మాణం జరుగుతుండగా, అక్కడి నుంచే వచ్చే నెలలో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్ట్ పాన్- ఇండియా స్థాయిలో విజువల్ గ్రాండియర్‌గా నిలవబోతుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**డ్రాగన్ విషయంలో తారక్ పై భారీ ఒత్తిడి**

ఇదిలా ఉండగా, బాలీవుడ్‌లో వచ్చిన వార్2 తర్వాత ఎన్టీఆర్‌కు ఈ సినిమా అత్యంత కీలకంగా మారింది. వార్2 తో ఆశించిన స్థాయి విజయం దక్కకపోవడంతో, డ్రాగన్ ద్వారా ఎలాగైనా స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలనే ఒత్తిడి కూడా అతనిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే డ్రాగన్ పై అభిమానుల అంచనాలు కూడా భారీగా పెరిగాయి. సోషల్ మీడియాలో ఈ డిలే అంశంపై మిక్స్‌డ్ రియాక్షన్ కనిపిస్తోంది. కొంతమంది అభిమానులు ఇంకెంత లేట్? అంటూ అసహనం వ్యక్తం చేస్తుంటే, మరికొందరు మాత్రం మంచి అవుట్‌పుట్ కోసం సమయం తీసుకోవడం సరైన నిర్ణయమేనని టీమ్‌కు మద్దతు తెలుపుతున్నారు. మొత్తానికి, డ్రాగన్ టీమ్ తీసుకున్న ఈ డెసిషన్ రిస్క్‌తో కూడుకున్నదే. ఒకవైపు డిలే వల్ల మార్కెట్‌లో ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, మరోవైపు పర్ఫెక్ట్ అవుట్‌పుట్ సాధిస్తే అది భారీ రివార్డ్‌గా మారే అవకాశం ఉంది. కంటెంట్‌పై ఉన్న కాన్ఫిడెన్స్, క్లియర్ విజన్‌తో ముందుకు సాగుతున్న ఈ ప్రాజెక్ట్ నిజంగా తారక్ లైఫ్ లో గేమ్ ఛేంజర్ అవుతుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సారా స్టార్ హీరోయిన్స్‌ను సైడ్ చేసిందా?





భారతీయ సినీ పరిశ్రమలో మరో ప్రతిష్టాత్మక బయోపిక్ చుట్టూ ఆసక్తికరమైన చర్చ మొదలైంది. లెజెండరీ నటి మధుబాల జీవితం ఆధారంగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌లో యువ నటి సారా అర్జున్ పేరు ప్రధానంగా వినిపించడం, పరిశ్రమలోనే కాకుండా అభిమానుల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఈ పాత్ర కోసం జరిగిన పోటీ.. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌కు మరింత హైప్‌ను తెచ్చింది. ఈ బయోపిక్ కోసం తొలుత పలువురు ప్రముఖ నటీమణుల పేర్లు పరిశీలనలోకి వచ్చినట్లు సమాచారం. అందులో సాయి పల్లవి, కియారా అద్వానీ పేర్లు బలంగా వినిపించాయి. వీరిద్దరూ తమదైన శైలి, నటనతో ప్రేక్షకాదరణ పొందిన వారే. అయితే, చివరకు ఈ కీలక పాత్రకు సారా అర్జున్‌ను ఎంపిక చేసినట్లు వార్తలు రావడం ఆసక్తికరంగా మారింది. టాప్ హీరోయిన్స్ మధ్య జరిగిన ఈ రేస్‌లో సారా ముందుకు రావడం, ఆమె కెరీర్‌లో పెద్ద మలుపుగా చూడవచ్చు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన సారా, రీసెంట్ గా ధురంధర్ తో మరింత గుర్తింపు పొందింది. ఆ సినిమాతో వచ్చిన మైలేజ్ ఆమెకు ఈ భారీ అవకాశాన్ని తెచ్చిపెట్టిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవైపు కెరీర్ టర్నింగ్ పాయింట్‌గా నిలిచే అవకాశం కాగా, మరోవైపు ఇది ఆమెకు పెద్ద పరీక్ష కూడా. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో మెయిన్ ఎట్రాక్షన్, దాని క్రియేటివ్ టీమ్. జస్మీత్ కె రీన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శక నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో సినిమా తెరకెక్కనుండటం విశేషం.

భన్సాలి సినిమాలకు ఉండే విజువల్ గ్రాండియర్, భావోద్వేగ గాఢత ఈ బయోపిక్‌కి కూడా ఉంటుందని అంతా భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో భారతీయ సినిమాల్లో బయోపిక్స్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. నిజ జీవిత కథలను, ముఖ్యంగా సినీ లెజెండ్స్ జీవితాలను తెరపైకి తీసుకురావడంలో డైరెక్టర్లు ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మధుబాల జీవితం ఆధారంగా సినిమా రావడం మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఆమె అందం, మిస్టరీ, వ్యక్తిగత జీవితంలోని విషాదం.. అన్నీ కలిసిన కథ కావడంతో, ఇదొక ఎమోషనల్ జర్నీగా ఉండే అవకాశం ఉంది. అయితే, ఈ కాస్టింగ్‌పై సందేహాలూ వ్యక్తమవుతున్నాయి. "మధుబాల పాత్రకు సారా సరిపోతుందా?" అనే ప్రశ్న సోషల్ మీడియాలో వినిపిస్తోంది. ఒకవైపు ఆమెకు వచ్చిన అవకాశాన్ని ప్రశంసిస్తున్నవారు ఉంటే, మరోవైపు ఈ ఐకానిక్ పాత్రకు అవసరమైన గ్రేస్, స్క్రీన్ ప్రెజెన్స్‌ను సారా అందించగలదా అనే చర్చ కూడా సాగుతోంది. ఈ మూవీ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఈ వార్తలతోనే సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

Printed, Published and Owned by VENKATESHWARLU VUPPALA, Printed at KRK Printers #2-3-703, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana- 500013, Published at # 502, Kubera Towers, Narayanaguda, Hyderabad, Telangana -500029, Editor : VENKATESHWARLU VUPPALA, RNI NO: TELTEL/2021/81802, CELL NO: 8125551235, newsindiatelugudaily@gmail.com